సదస్సులో మాట్లాడుతున్న ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త మధుశేఖర్

వరిలో వెదజల్లే పద్ధతి పాటించాలి

● ఏరువాక శాస్త్రవేత్త మధుశేఖర్, ఆలేరు ఏడీఏ వెంకటేశ్వర్లు

గుండాల, డిసెంబర్ 18: రైతులు వరి సాగులో వెదజల్లే పద్ధతిని పాటించాలని ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త మధుశేఖర్, ఆలేరు ఏడీఏ వెంకటేశ్వర్లు రైతులకు సూచించారు. సోమవారం మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలోని రైతువేదికలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రైతులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. వరిలో వెదజల్లే పద్ధతి వల్ల రైతులకు పెట్టుబడి ఖర్చులు తగ్గుతాయని, అధిక దిగుబడి వస్తుందని పేర్కొన్నారు. వరిలో పొట్టిగా ఉండి, ధృఢమైన కాండం కలిగిన రకాలను ఎంచుకోవాలని సూచించారు. పీఎస్‌బీ వాడకం వల్ల భూమిలో మిగిలిపోయిన సారాన్ని తిరిగి అందించడానికి దోహదపడుతుందన్నారు. ముందుగా పచ్చిరొట్ట సాగు చేయడం వల్ల భూమికి కావాల్సిన పోషకాలు అందడం వల్ల దిగుబడి పెరుగుతుందన్నారు. రైతులు అధిక దిగుబడి సాధించే దిశగా ఆలోచన చేయాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ బండారు సంధ్యాశ్రీనివాస్, ఏఓ ఎస్.లావణ్య, ఏఈఓలు పాల్గొన్నారు.

రాఘవాపురంలో మాట్లాడుతున్న ఏపీఓ వెంకటకిషన్

ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలి

● ఏపీఓ వెంకటకిషన్

ఆలేరురూరల్, డిసెంబర్18 : ఉపాధి హామీ పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని ఏపీఓ వెంకటకిషన్ సూచించారు. మండలంలోని రాఘవాపురం, తూర్పుగూడెం గ్రామాల్లో 2024–25 సంవత్సరానికి గానూ నిర్వహించాల్సిన ఉపాధి పనుల గుర్తింపునకు సోమవారం నిర్వహించిన గ్రామ సభల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం గ్రామాల్లో చేపట్టాల్సిన పనులపై చర్చించారు. సమావేశంలో సర్పంచులు బక్క రాంప్రసాద్, వంగాల శ్రీశైలం, టెక్నికల్ అసిస్టెంట్ మానస, పంచాయతీ కార్యదర్శులు ఇందిర, తిరుమలాచారి, ఉపాధిహామీ కూలీలు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి

● ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

ఆత్మకూరు(ఎం), డిసెంబర్18 : నియోజకవర్గంలోని అన్ని గ్రామాల అభివృద్ధికి పార్టీల కతీతంగా కృషి చేస్తానని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. మండల కేంద్రంలో నిర్మించిన ఆరోగ్య ఉప కేంద్రం, రజక సహకార సంఘం, ముదిరాజ్ సంఘం, పద్మశాలి సంఘం భవనాలను సోమవారం ఆయన ప్రారంభించారు. సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సహకారంతో ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తానన్నారు. ఎన్నికల ముందు ప్రకటించిన ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. అనంతరం కాంగ్రెస్ మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్నారు. వివిధ శాఖల అధికారులు ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ తండా మంగమ్మాశ్రీశైలంగౌడ్, జడ్పీటీసీ కొడిత్యాల నరేందర్‌గుప్తా, పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్‌రెడ్డి, పంచాయతీరాజ్ డీఈ రాంకిషన్, ఏఈ సునీత, స్థానిక సర్పంచ్ జన్నాయికోడె నగేశ్, వైస్ ఎంపీపీ పద్మ, ఉప సర్పంచ్ నవ్య, కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షుడు సంజీవరెడ్డి, మండలాధ్యక్షుడు లక్ష్మారెడ్డి, వివిధ సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

రజక సహకారసంఘం భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాల దరఖాస్తుకు 31 వరకు గడువు

భువనగిరి అర్బన్, డిసెంబర్ 18 : 2023–24 విద్యాసంవత్సరానికి జిల్లాలోని వివిధ ప్రైవేటు, ప్రభుత్వ కళాశాలల్లో చదువుతున్న ఎస్సీ విద్యార్థులు పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 31 వరకు అవకాశం ఉందని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఎం. జయపాల్‌రెడ్డి సోమవారం ప్రకటనలో తెలిపారు. ఫ్రెష్, రెన్యూవల్ ఉపకార వేతనాల కోసం విద్యార్థులు కులం, ఆదాయంతో పాటు తగిన ధ్రువపత్రాలతో ఆన్‌లైన్‌లో దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న గత సంవత్సరానికి సంబంధించిన ఉపకార వేతనాల దరఖాస్తుల హార్డ్ కాపీలను జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయములో ఈ నెల 23లోగా అందించాలని కళాశాలల యాజమాన్యాలను ఆదేశించారు. విద్యార్థులు ఉపకారవేతనాలకు వెబ్ సైట్ http://telanganaepass.cgg.gov.inలో దరకాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు.

'డ్యూయల్ ఓట్లపై దృష్టి సారించాలి'

ఆత్మకూరు(ఎం),డిసెంబర్18 : రెండుచోట్ల ఓటు కలిగి ఉన్న వారిని గుర్తించి ఒక చోట తొలగించాలని మాస్టర్ ట్రైనర్ చిత్తరంజన్ సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బీఎల్ఓలకు ఓటరు జాబితా సవరణపై ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో పలు విషయాలను వివరించారు. ఈ నెల 20 వరకు జాబితాలో సవరణ చేసి సంబంధిత సమాచారాన్ని తాసీల్దార్ కార్యాలయంలో అందించాలన్నారు. దాంతో పాటు జనవరి 1, 2024 వరకు 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఓటరుగా నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో తాసీల్దార్ జల కుమారి, డిప్యూటీ తాసీల్దార్ షఫియోద్దీన్, ఆర్ఐ యాదగిరి, సీనియర్ అసిస్టెంట్ పాండు, వివిధ గ్రామల బీఎల్ఓలు పాల్గొన్నారు.

ఓటరు నమోదుపై బీఎల్ఓలకు అవగాహన కల్పిస్తున్న మాస్టర్ ట్రైనర్ చిత్తరంజన్

పాముకుంటలో వరినాట్లు వేస్తున్న కూలీలు

జోరుగా వరినాట్లు

చెరువుల్లో పుష్కలంగా నీరు.. యాసంగిలో పెరుగనున్న సాగు

రాజాపేట, డిసెంబర్ 18 : మండలంలో బోరుబావుల కింద యాసంగి వరినాట్లు జోరందుకున్నాయి. రాజాపేట మండలంలో 23 గ్రామ పంచాయతీలు ఉండగా 12 చెరువులు, 32 కుంటలు ఉన్నాయి. అయితే కేసీఆర్ ప్రభుత్వం చెరువులను బాగు చేయడంతో వాటి నీటి నిల్వ సామర్థ్యం పెరిగి ప్రస్తుతం నీటితో కళకళలాడుతున్నాయి. దాంతో భూగర్భ జలాలు పెరిగి బోరుబావుల్లో సైతం సమృద్ధిగా ఉన్నాయి. సాగుకు సరిపడా నీళ్లు ఉండడంతో రైతులు ఉత్సహంగా వరి సాగు చేస్తున్నారు. మండల వ్యాప్తంగా వరి నాట్లు పనుల్లో రైతులు బిజీగా ఉన్నారు. గతేడాది యాసంగిలో మండలంలో 20 వేలకుపైగా ఎకరాల్లో వరిసాగవగా.. ఈ సారి విస్తీర్ణం పెరుగనున్నట్లు ఏఓ మాధవి తెలిపారు. విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉన్నట్లు పేర్కొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

FLAT FOR SALE
★HAYATHNAGAR: Walkable Distance, Vijayawada Highway, Beside Bus Stop, Sup. Luxurious 3 BHK Flats, Ready to move, 2 side 30' Rd. Ph: 9247326642 / 9849801477.
NT-314488

WANTED
★రామకృష్ణ గ్రూపు (A.P, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషంట్ల సేవకు ఇంటి/వంటపని, బేబికేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గం.ల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5వేలు కమీషన్. 9281452762, 9515108830.
NT-314474

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | తాటిపర్తి : 9182777638

స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం

రాజుకు ఆర్థిక సాయం చేస్తున్న స్నేహితులు

ఆత్మకూరు(ఎం),డిసెంబర్18 : మండలంలోని కోరటికల్‌కు చెందిన గజ్జెల్లి రాజు భార్య ఇటీవల మృతి చెందింది. విషయం తెలుసుకున్న రాజు స్నేహితులు (2006–2007 బ్యాచ్‌కు చెందిన పదో తరగతి పూర్వ విద్యార్థులు) సోమవారం గ్రామానికి వెళ్లి పరామర్శించారు. స్నేహితుడికి రూ.42వేల ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో కోల సోమేశ్, నాగుల నరేశ్, శ్రీకాంత్, బద్రి పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

బీబీనగర్, డిసెంబర్ 18 : మండలంలోని గుర్రాలదండికి చెందిన బానోతు వాచ్చానాయక్ అనారోగ్యంతో మృతిచెందాడు. మృతుడి కుటుంబానికి జడ్పీటీసీ గోలి ప్రణితాపింగళ్‌రెడ్డి రూ.10 వేల ఆర్థిక సాయం పంపించగా సోమవారం స్థానిక బీఆర్ఎస్ నాయకులు గ్రామానికి వెళ్లి అందించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో సర్పంచ్ భానోతు లాలూనాయక్, బానోత్ కవినాయక్, ధరావత్ రాజు, ధరావత్ బిచ్చా, రాజ్‌కుమార్, గణేశ్ పాల్గొన్నారు.

లారీని ఢీ కొట్టిన ఆర్టీసీ బస్సు

● పలువురు ప్రయాణికులకు గాయాలు

యాదగిరిగుట్ట, డిసెంబర్18: అతివేగంగా వెళ్తున్న ఆర్టీసీ బస్సు లారీని ఢీ కొట్టగా పలువురికి గాయాలయ్యాయి. ఈ ఘటన మండలంలోని పెద్దకందుకూరు స్టేజీ వద్ద హైదరాబాద్ – వరంగల్ జాతీయ రహదారిపై సోమవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వరంగల్–1 డిపోకు చెందిన ఆర్టీసీ సూపర్ లగ్జరీ బస్సు వరంగల్ నుంచి హైదరాబాద్‌కు వెళ్తుండగా పెద్దకందుకూరు స్టేజీ వద్ద ద్విచక్రవాహనాన్ని తప్పించబోయి ఎదురుగా వస్తున్న లారీని ఢీ కొట్టింది. ఈ సమయంలో బస్సులో 40 మంది ప్రయాణికులు ఉండగా.. ముగ్గురు ప్రయాణికులు, ఇద్దరు ద్విచక్ర వాహన దారులు, ఆర్టీసీ బస్సు డ్రైవర్‌కు గాయాలయ్యాయి. పోలీసులు వారిని భువనగిరి, ఆలేరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. లారీ డ్రైవర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

యాదగిరిగుట్ట ఘాట్ రోడ్డుపై ప్రమాదం

యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి వెళ్లే ఘాట్ రోడ్డుపై సోమవారం రెండు కార్లు ఢీ కొన్నాయి. ఈ ప్రమాదంలో ఒకరికి తీవ్రంగా.. నలుగురికి స్వల్పంగా గాయాలయ్యాయి. ఆలయ సిబ్బంది క్షతగాత్రులను భువనగిరి ఏరియా ఆస్పత్రికి తరలించారు.

ఇంటి ఎదుట నిలిపిన ట్రాక్టర్‌కు నిప్పు

యాదగిరిగుట్ట, డిసెంబర్ 18: మండలంలోని చొల్లేరు గ్రామానికి చెందిన కొక్కలకొండ మల్లేశ్ తన ట్రాక్టర్‌ను ఆదివారం రాత్రి తన ఇంటి ఎదుట నిలబెట్టాడు. అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ట్రాక్టర్‌కు నిప్పు పెట్టడంతో పూర్తిగా తగులబడింది. సోమవారం ఉదయం బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.